1

నవతెలంగాణ

నల్లగొండ

శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రేవంత్ రెడ్డికి పాలాభిషేకం: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపినసందర్భంగా గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు వ్యతిరేకంగా .. 10న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చండూరు



కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ వ్యతిరేకంగా ఈ నెల 10న ఇందిరాపార్కు దగ్గర నిర్వహించే ధర్నాను రైతులు కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. గురువారం ఆ పార్టీ మునుగోడు నియోజక వర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం గట్టుప్పల్ మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సందర్భంగా మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దలకు వేసే విధంగాకేంద్ర బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ వల్లపేదలకు ఒరిగింది ఏమీలేదన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు డీజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల పైన ఆర్థిక భారాలు మోపబడ్డాయన్నారు. మూడోసారి ఎన్నికైన మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నారు. ఉపాధి హామీకి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా కనీస మద్దతు ధర మర్చిపోయారన్నారు. బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు, కూలీలు, కార్మికులు, యువతీ యువకులు ,మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున,నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి,మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేశం, మర్రిగూడ మండల కార్యదర్శి, ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, ప్రజా సంఘాల నాయకులు వరికుప్పల ముత్యాలు,కట్ల లింగస్వామి ,లక్ష్మి, కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం, కకునూరి నగేష్, పెద్దగోని నరసింహ, శ్రీనివాస్,శ్రీశైలం, ఖమ్మం,రాములు పాల్గొన్నారు.

సర్వర్..వెరీ స్లో..



- 11 దాటితే సిగ్నల్ అవుట్... మూడు దాటితే ప్రత్యక్షం
- దరణి సేవలకు తిప్పలు.. రోజు ఐదుకు మించని రిజిస్ట్రేషన్లు..
- మీ సేవ కేంద్ర లకు తప్పని తిప్పలు...

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రెవెన్యూ వ్యవస్థలో అక్రమార్కుల ఆదాయానికి.. ఆసరాగా. అవినీతికి మారుపేరుగా దరణి వెబ్‌సైట్ ప్రత్యక్షమైందని భావించి ధరణి స్థానంలో భూ భారతిని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తులో భాగంగా.. రెవెన్యూ మీ సేవల నెట్‌వర్క్‌ను నేషనల్ పాలసీకి. సంస్థకు అ బాధ్యతలు అప్పగించిన తర్వాత నెల రోజుల నుంచి సర్వర్ వెరీ స్లో.. అనే మాట తహసీల్దార్ కార్యాలయంలో, మీసేవ కేంద్రాల్లో సర్వసాధారణంగా మారింది.. నెట్‌వర్క్ సమస్య వల్ల రెవెన్యూ సేవలు నత్తనడకన సాగుతున్నాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాల పరిధిలో . 412 మీసేవ కేంద్రాలు సేవలు. అంది స్తున్నాయి. నల్లగొండ జిల్లాలో 177 సూర్యాపేటలో 143 యాదాద్రి భువనగిరిలో 92 మీసేవ కేంద్రాలు ఉన్నాయి.

11 దాటితే సిగ్నల్ అవుట్... మూడు దాటితే ప్రత్యక్షం

రెవెన్యూ వ్యవస్థలో, మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రధానంగా ఉన్న సర్వర్ ఉదయం 11 గంటలకు మంచి సమస్య మొదలయ్యి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతా ఉంది. ఈ సర్వర్ సమస్య వల్ల ఎప్పుడు సిగ్నల్ వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో ఆన్లైన్ సేవలు పొందాల్సిన లబ్ధిదారులు ప్రజలకు అందించాల్సిన అధికారులు తీవ్ర ఇబ్బందుల కు గురవుతున్నారు. అత్యవసరంగా పొందాల్సిన పత్రాలు, రిజిస్ట్రేషన్లు సకాలంలో కావడం లేదు. గంటల తరబడి కార్యాలయం వద్ద, మీసేవ కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది.

దరణి సేవలకు తిప్పలు .. రోజు ఐదుకు మించిన రిజిస్ట్రేషన్లు..

వ్యవసాయ భూములు, అమ్మకాలు, కొనుగోలు, వారసత్వ పట్టా మార్పిడి, భాగాల పంపిణీ , దరణి సేవలకు సర్వర్ సమస్య తీవ్రంగా వేధిస్తుంది. నిత్యం రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం నుంచి అందించవలసిన కులము, ఆదాయం, జనన, మరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ, రేషన్ కార్డుల లో పేరు నమోదు ప్రక్రియ నత్త నడకన సాగుతుంది. గత 20 రోజుల క్రితం వరకు ప్రతిరోజు 20 నుంచి 30 రిజిస్ట్రేషన్ లో జరిగేవని ప్రస్తుత సర్వర్ సమస్య వల్ల ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కూడా ఐదు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయలేకపోతున్నామని అధికారులు పేరుకుంటున్నారు. గంటల తరబడి, రోజుల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షణం చేయాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మీ సేవ కేంద్రాలకు తప్పని తిప్పలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాల పరిధిలో 412 మీసేవ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో 177 సూర్యాపేటలో 143 యాదాద్రి భువనగిరిలో 92 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. మీసేవ కేంద్రాల ద్వారా 670 సేవలు ప్రజలకు అందుతున్నాయి..సర్వర్ సమస్య వల్ల లబ్దిదారులకు సకాలంలో సేవలు అందడం లేదు.

సర్వర్ ప్రాబ్లంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
రాందాస్ ఎస్ మీసేవ నిర్వాహకులు.



నెలరోజుల నుంచి ఉదయం 11 గంటలకు దాటితే సర్వర్ సమస్య ప్రారంభమై సాయంత్రం మూడు గంటలు దాటిన తర్వాత కూడా ఇస్తారు పూర్తిస్థాయిలో నెట్వర్క్ రావడం లేదు దీంతో ప్రజలకు అందించాల్సిన సేవలను సకాలంలో అందించలేకపోతున్నాం. ప్రభుత్వ కార్యకలాపాలకు ఇంతకముందు మీసేవ వాళ్ళ అడ్మిన్ తో పేమెంట్స్ జరిగేవి. ప్రస్తుతం టీ వ్యాలెట్, స్కానర్ ద్వారా చేయాల్సి వస్తుంది దీంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సర్వర్ సమస్య వల్ల సేవా కేంద్రాలు నడవక ఆర్థికంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది .

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ దేవ్ సింగ్ హెచ్చరించారు. గురువారం పట్టణం మండలం పరిధిలో పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్లు యూరియాను అధిక ధరలకు వ్యతిరేకించకూడదని అలా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక ధరలకు విక్రయించినట్టయితే రైతులు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రాథమిక సహకార కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రస్తుతం మంచు ఎక్కువగా ఉండటం వల్ల పంట కొంత ఎదుగుదల తగ్గుతుందని చెప్పారు. యూరియాను అధికంగా వాడినట్లయితే పంటలకు తెగుళ్ల సోకి దిగుబడి తక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మిర్యాలగూడ మండలంలో ఈ యాసంగి సీజన్‌కు గాను సహకార కేంద్రాల ద్వారా యూరియా సరఫరాటన్నులలో 4173 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు దుకాణా దారుల ద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. వాతావరణంలో మంచు అధికంగా ఉండడం వలన పంట పొలాలు పెరుగుదల కొంచెం తక్కువగా ఉందని అలాంటి పంట పొలాలలోమల్టీ న్యూట్రియన్స్ స్ప్రే చేసుకోవాలని రైతులను సూచించారు. అధిక యూనియన్ వాడడం వల్ల రోగాల బారిన పడి దిగుబడి తగ్గే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దిరావత్ సైదానాయక్, ఏఈవోలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్గొండ సమీపంలోని రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రసవాలతోపాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, సౌకర్యాలను అన్నిటిని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రసవాల సంఖ్యను పెంచాలని, అలాగే వైద్య పరీక్షలు, ఓపిని పెంచాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాములబండ తండా పిహెచ్‌సిలో స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ లేనందున ఇబ్బందిగా ఉందని, స్టాఫ్ నర్స్‌తో పాటు,ల్యాబ్ టెక్నీషియన్‌ను ఏర్పాటు చేయాలని కోరగా, తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

హైదరాబాద్ నెల్లి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు అందజేసిన చెక్కులను గురువారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు నాయక్ చేతుల మీదుగా పాఠశాల 8వ తరగతి 9వ తరగతి పదవ తరగతి చదువుతున్నటువంటి ఎస్సీ ఎస్టీ ఆరుగురు విద్యార్థులకు కల్పవల్లి స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లి ఫౌండేషన్ చేపడుతున్నటువంటి సేవలను కొనియాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. చెక్కులు అందజేసిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్ రెడ్డి, సైదా నాయక్, అశోక్ కుమార్, శ్రీనివాస్, జాన్ నాయక్ ,సరస్వతి, నీరజ, సువర్ణ, సుధాకర్ నరసింహ , తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వేతనం బకాయిలు వెంటనే ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికుల ధర్నా..వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పెరిగిన వేతనం బకాయిలు వెంటనే ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021 లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, తవల్స్, కొబ్బరి నూనె,చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, సీహెచ్ వెంకన్న, మున్సిపల్ కార్మికులు మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి, సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ, కనకయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

- అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన

నవతెలంగాణ-క్లాక్‌టవర్



జీవో నెంబర్ 81 ప్రకారం 61 సంవత్సరంల వయస్సు పైబడిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం కొత్తగా నియమించే విలేజ్ లెవెల్ ఆఫీసర్ నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం అన్నారు. గురువారం వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు నిరసిస్తూ సుభాష్ విగ్రహం దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి గ్రామాల్లో పనిచేసిన వీఆర్ఏలకు జీవో నంబర్ 81,85 ప్రకారం ఇంటర్ డిగ్రీ చదివిన వారిని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగాలలో నియామకాలు చేపట్టారు 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ ల స్థానంలో వారి వారసులుగా ఉన్న 3797 మందికి విలేజ్ లెవెల్ అధికారి ఉద్యోగానికి ప్రాధాన్యత ఇచ్చి నియామకాలు చేపట్టాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వీఆర్ఏ జేఏసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరితో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు కే నగేష్, ఏ రవి ,వీఆర్ఏ వారసులు వెంకన్న, అంజయ్య ,సయ్యద్, సుధాకర్, మట్టయ్య , రాజు , వెంకటమ్మ, యమునా రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుకగా పనిచేస్తున్న మరో అవకాశమివ్వండి

- విద్యా రంగ సమస్యల పరిష్కారినికి కృషి
- నల్లగొండ పట్టణంలో పర్యటన..
- ఉపాధ్యా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, ఉపాధ్యాయ సమస్యలను, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనకు మళ్లీ ఒక అవకాశమివ్వాలని వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. గురువారం.నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాలను, ప్రగతి, గౌతమి జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల పాఠశాల, బాలుర పాఠశాల, జిల్లా ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం, జిల్లా పారిశ్రామిక శిక్షణా కేంద్రం, ఉర్దూ పాఠశాలను పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలో, పాఠశాలలో ఉపాధ్యాయ అధ్యాపకులు ఎమ్మెల్సీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యా రంగా ప్రస్తుత పరిస్థితులు వాటిపై తను ఎమ్మెల్సీగా చేసిన కృషి వివరించారు. మోడల్ స్కూల్, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ నుంచి హైదరాబాద్ కు పాదయాత్ర, కేజీబీవీ ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారం కోసం ప్రాతినిధ్యాలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల కోసం ప్రభుత్వం వెంటపడి సుప్రీంకోర్టులో లాయర్లు నియమించి బదిలీల ప్రక్రియ జరిగేందుకు కృషి, పదివేలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, 50 వేల పైచిలుకు ఉపాధ్యాయుల బదిలీలు సాఫీగా జరిగేందుకు కృషి, కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులైజేషన్‌కు మద్దతు, ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల నియామకం కోసం మండలంలో ప్రస్తావన ఇలా పలు ప్రభుత్వ ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల సాధనలో ముందుండి చేసిన కృషిని గుర్తు చేశారు. ప్రైవేటు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపకులు పలు సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తేగా వాటి పరిష్కారానికి తన వంతుగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారినికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ అధ్యాపక బృందం వారికి మద్దతును తెలిపారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతకు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ ఆటలు పోటీలను నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు ప్రారంభించారు. క్రీడాకారులు ఉదయం 8 గంటల వరకు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిపీటక సద్ధమ్మ సజ్జయనకు బుద్ధ వనం ముస్తాబు

నేడు బుద్ధవనం ఉచిత సందర్శన

నవతెలంగాణ-నాగార్జునసాగర్



లైఫ్ ఆఫ్ బుద్ధ ధర్మ పౌండేషన్ ఇంటర్నేషనల్, సికింద్రాబాద్ మహాబోధి సొసైటీ సంయుక్తంగా తెలంగాణ టూరిజం సహకారంతో నిర్వహిస్తున్న తిపీటక సద్ధమ్మ సజ్జయన పఠణోత్సవానికి బుద్ధవనం ముస్తాబయింది. శుక్రవారం నాడు తెలంగాణ టూరిజం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టులో బుద్ధ దమ్మ పఠణోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుద్ధవనాన్ని రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. దక్షిణ భారతదేశంలో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో అది బుద్ధవనములో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పలు బౌద్ధ దేశాల నుండి బౌద్ధ భిక్షువులు హాజరుకానున్నారు. శుక్రవారం నాడు నిర్వహించే కార్యక్రమానికి గాను బుద్ధ వనం సందర్శించే వారికి ఉచితంగా సందర్శించే విధంగా అవకాశం తెలంగాణ టూరిజం కల్పించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి బౌద్ధ అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీఈఓ

నవతెలంగాణ-వేములపల్లి



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కృషి చేయాలని డిఇఓ బి బిక్షపతి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ను కేటాయించి ప్రిపరేషన్ చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ,ఆహార విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీరి వెంట ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్, మోడల్ స్కూల్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గీతా మందిర వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

గీతా మందిరం 27 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు జరిగే వేడుకలలో భాగంగా గురువారం ప్రారంభ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గురువారం పతాక ఆవిష్కరణ, మలయాళ స్వామి పూజ, కలశస్థాపన, భగవద్గీత పారాయణం, జ్యోతి ప్రజ్వలన, స్వామీజీ శివానంద స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి స్వామి ప్రవచనాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మందిర ప్రతినిధులు మంచుకొండ సోమయ్య, వీర్లపాటి అంతయ్య, సోమా సక్కుబాయి, సోమ గీత, కొత్తూరు వెంకటేశ్వర్లు, కూరెళ్ళ వెంకన్న, గంజి మారయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల మూడు నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం ముగ్గురు అభ్యర్థులు వారి నామినేషన్లను దాఖలు చేసినట్టు నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, చాలిక చంద్రశేఖర్లు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.

ఎస్సీ-ఏ గ్రూప్ నుండి పంబాల, మన్నె కులాలను వెంటనే తొలగించాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ వర్గీకరణ లో భాగంగా ఏ గ్రూప్‌లో చేర్చబడిన పంబాల,మన్నె కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం నకిరేకల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పర్వతం ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 4 తేదిన తెలంగాణ ప్రభుత్వం శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం సంతోషకరమని అయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాకారమయ్యేందుకు 30 ఏళ్లుగా పోరాడిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ- ఏ గ్రూప్ లో అత్యంత వెనకబడిన కులాల తో పాటు ,అభివృద్ధి చెందిన మాల ఉప కులాలైన పంబాల,మన్నె కులాలను చేర్చడం చాలా దారుణమని అయన అన్నారు. ఇప్పటికే అన్ని రంగాల్లో భారీ సంఖ్యలో ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు పొంది,అభివృద్ధి చెందిన పంబాల,మన్నె కులాల వలన వాటి తో పోటీ పడలేక,ఏ గ్రూప్ లో ఉన్న అత్యంత వెనకబడిన కులాలు ఇంకా వెనకబడి పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య, కళ్లెం నరసింహ,వానరాశి నారాయణ,వానరాశి మత్స్యగిరి, కళ్లెం నాగేశ్వరరావు, వేముల యాదయ్య, పస్తం నగేష్,పర్వతం విజయ్, పస్తం ఆంజనేయులు, కడమంచి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రసాద వితరణ



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన అలు గుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం గురువారం వారి కుటుంబ సభ్యు లు శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయం షిర్డీ సాయి బాబా మందిరంలో ప్రసాద విత రణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రసాద వితరణ చే పట్టేందుకు ముందుకొచ్చిన అలుగుబెల్లి సుశీలమ్మ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మీ, అలుగుబెల్లి లీలమ్మ, దేవరపల్లి మల్లీశ్వరి, దేవినేని రవికుమార్, తొగరు సీతారాములు, చలపతి, నాగేశ్వరావు,రాజేష్, వెంకట నారాయణ, కోదాటి శ్రీను,పలువురు భక్తులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సూర్యాపేట

శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వప రిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపా ధ్యాయులుగా పాత్రలు పోషించి చక్కటి అభినయాన్ని ప్రదర్శించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ ప్రతిభని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల హెడ్మాస్టర్ పీ చత్రు నాయక్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల సబ్సిడీలపై కోతలు.. కార్పొరేట్లకు రాయితీలు

- ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- మీసాల కాశయ్య ఆశయ సాధనకు కృషి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగన్న



నవతెలంగాణ-పాలకీడు

పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదని, కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందని, పేదలకు ఇస్తున్న సబ్సిడీలకు కోతలు పెట్టి, కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు ఇచ్చే విధంగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఇటీవల మరణించిన పాలకీడు మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య స్మారక స్థూపాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి పదివేల కోట్ల కోతలు, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ పెంచకపోవడం, ప్రయివేటీకరణకు పెద్దపీట వేశారని, మహిళలకు, పేదల అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు లేవని మండిపడ్డారు. రూ.1కోటీ 85 లక్షల కోట్ల అప్పులు చేసి, పెద్ద ఎత్తున వడ్డీల భారం మోపుతూ, ప్రజలపై పన్నుల మీద పన్నులు వేస్తూ సంపన్నులు, కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, పాలకవర్గం హామీలను అమలు చేయడానికి ప్రభుత్వానికి ఆదాయం లేదంటున్నారు, ఆ విషయం ప్రజలకు హామీలు ఇచ్చేటప్పుడు తెలువదా అని ప్రశ్నించారు. ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున మహా ధర్నా చేపడుతున్నామని, దాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.

మీసాల కాశయ్య ఆశయ సాధనకు కృషి..

సమాజంలో అందరి కోసం ఎర్రజెండా పని చేస్తే, కొందరి కోసమే ఇతర పార్టీలు పనిచేస్తాయని జూలకంటి రంగన్న అన్నారు. తాను మిర్యాలగూడ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మీసాల కాశయ్య సర్పంచిగా పనిచేశారని తెలిపారు. సర్పంచిగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, తన వంతుగా పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన అనారోగ్యంతో చిన్న వయసులోనే మరణించడం తనను బాధించిందని, ఆయన లేని లోటు కుటుంబానికి, స్థానికంగా పార్టీకి పూడ్చలేనిది అన్నారు. పార్టీ స్థానిక నాయకత్వం సహకారంతో స్థూపాన్ని నిర్మించడం పట్ల కుటుంబాన్ని అభినందించారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మట్టేష్, మాజీ సర్పంచి గుర్రం ధన మూర్తి, రాఘవరెడ్డి, మండల కమిటీ సభ్యులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, యేసు రత్నం, ఆర్లపూడి వీరభద్రం, నాయకులు ఎల్లయ్య రామిరెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- కుటుంబానికి రక్షణ కల్పించండి
- భాదితులను పరామర్శించి కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని నింపిన.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఇటీవల హత్యగావించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అలాగే సభ్యులు బంటి ఇంటికి వెళ్ళి బంటి భార్య బార్గవి,తండ్రి బిక్షం ,అక్క శ్వేత,బావ నరెష్ లను పరమర్శించి మనో ధైర్యం కల్పించారు.బంటి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టరెట్ కు వెళ్ళి బంటి హత్య కేసు పురొగతి పై చర్చించారు.బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే భాధితులకి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. కేసు వెనక్కి తీసుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తామని లేకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు కమిషన్ చైర్మెన్‌కు చెప్పగా హత్యలో పాల్గొన్న నిందితులను,బెదిరింపులకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అరెస్టు చేశామని మిగతవారిని సైతం అరెస్టు చెస్తామని అదనపు ఎస్పీ, డిఎస్ పి వివరించారు. బాధిత కుటుంబానికి నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించామని కలెక్టర్ వివరించారు. కుటుంబాన్ని పూర్తి స్థాయిలో అదుకోవాలని చట్టం ప్రకారం నిత్యావసర సరుకులు తక్షణ సహాయం అందజేయాలని,పెన్షన్ , ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అయిదు ఎకరాల భూ పంపిణీ చేయాలని, ఉద్యోగం ఇవ్వాలని కలెక్టర్ ని ఆదేశించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా డివియంసి సమావేశం జరపాలని,ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు,ఆర్డిఓ వేణు మాధవ్ ,ఎస్సీ సంక్షేమ అధికారి లత, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి యువజనులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మెన్ వెన్నెల గద్దర్



నవతెలంగాణ-సూర్యాపేట

సమాజానికి ఆశాదాయకమైన విద్యార్థి యువకులు గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్ పిలుపునిచ్చారు. తెలంగాణ విద్యార్థి కామ యువజన సమితి సంస్థలు సంయుక్తంగా గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన డ్రగ్స్ ,గంజాయి వ్యతిరేక విద్యార్థి యువజన చైతన్య సదస్సులో ఆమె ప్రధాన వక్తగా హాజరై మాట్లాడారు. నేడు సమాజానికి మాదక ద్రవ్యాలు పెను సవాల్ గా మారాయని పేర్కొన్నారు. యువత విద్యార్థులు తక్షణ ఆనందం కోసం ఈ బలహీనతలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదన్నారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైనదని ఎన్నో ప్రజాస్వామ్య ఉద్యమాలకు దారులు వేసిందన్నారు. గంజాయి డ్రగ్స్ పైన తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన చైతన్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మాట్లాడుతూ గంజాయికి అలవాటు పడిన విద్యార్థులు ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీమ్ పాష మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి యువత గంజాయి, డ్రగ్స్ కి బానిసలు అవుతున్న తీరు దురదృష్టకరం అన్నారు. విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ ముదిరాజ్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బండ నాగరాజు గౌడ్ ,యువజన సమితి జిల్లా అధ్యక్షులు బిక్షం నాయక్, రైతు జనసమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ,జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు గోపి, సుమన్ నాయక్, యాకోబు రెడ్డి,చమకూరి మహేందర్, బస్వరాజు వినయ్, వరుణ్, బోజ్జ భరత్, మల్సూర్ నాయక్, బానోత్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారధి వెన్నలకు సన్మానం

తెలంగాణ సాంస్కృతిక సారధి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సూర్యాపేట జిల్లాకు విచ్చేసిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్‌ను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలుబొకెలతో సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా యూనిట్ కళాకారులు కూడా వెన్నెలకు ఘన స్వాగతం పలికారు.

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-మోతే

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతుల పంట పొలాలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ పరిధిలో వేలాది ఎకరాలు వరి నాట్లు వేశారని అన్నారు. నాట్లు పూర్తి అయిన నాటినుండి ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని దీంతోపంట పొలాలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, కాంపాటి శ్రీను, బూడిద లింగయ్య, నాగం మల్లయ్య, బానోతు లచ్చిరాం, చర్లపల్లి మల్లయ్య, సోమ గాని మల్లయ్య, దోసపాటి శ్రీను, కొండ భాస్కర్, షేక్ జహీనాబి, మండల ప్రజా సంఘాల నాయకులు వెలుగు మధు, ములుకూరి మణెమ్మ, ఎర్రబోయిన మాల్సూర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వేణారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

పీసీసీ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా జాయింట్ సెక్రటరి రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగుల సహాయకులైన 200ల మందికి అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ప్రియ శిష్యుడైన వేణారెడ్డి వివాహ వార్శికోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా రోగుల సహాయకులకు అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు, రుద్రంగి రవి, నీడ్స్ సాజిత్, సైదులు, కొత్త పవన్, వెంపటి శభరీ, తెరటపల్లి సతీష్, బిక్కుమళ్ల కృష్ణ, శ్రీరంగం రాము, డోగుపర్తి ప్రవీణ్ పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని ఎదుర్కోవడానికి యువత సిద్ధం కావాలి

- సానబోయిన ఉపేందర్ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మతోన్మాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సాన బోయిన ఉపేందర్ పిలుపునిచ్చారు. మం డలంలోని ఏపూర్ గ్రామంలో బుదవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆ సంఘం గ్రామ మహాసభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ యువతను ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మతాన్ని పెంచి పోషిస్తుందన్నారు. యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిత్యం ఏదో ఒక ప్రాంతాన మతం, కులం అని రెచ్చగొడుతూ వారిని అటువైపు నడిపిస్తూ కాలయాపన చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో యువతకు మొండి చేయి చూపిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువత నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగ భృతి చెల్లించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ మహాసభలో గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జుజ్జూరి సతీష్, షేక్ అఖిల్ పాషా, ఉపాధ్యక్షులుగా అవిరె సాయి కుమార్ సహాయ కార్యదర్శిగా నవిల లింగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ జిల్లా నాయ కులు అవిరె అప్పయ్య నాయకులు నూకల గిరి ప్రసాద్‌రెడ్డి, ఎరుకల నాగరాజు, సాయి ,లింగయ్య రవి, మహేష్, భిక్షం పాల్గొన్నారు.

గ్రీన్ వుడ్ పాఠశాలకు సీబీఎస్ఈ అనుమతి

- స్కూల్ చైర్మెన్ తుమ్మ లూర్దు మరెడ్డి, డైరెక్టర్ సరిత



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ గ్రీన్‌వుడ్ పాఠశాలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ద్వారా అనుమతి లభించిందని, ఇది తమకు చారిత్రాత్మకమైన విషయమని పాఠశాల చైర్మెన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరితలు అన్నారు. గురువారం సీబీఎస్ఈ గుర్తింపు పొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ టు సెకండరీ ఎడ్యుకేషన్ వరకు గ్రీన్‌వుడ్ పాఠశాల సీబీఎస్ఈ కింద గుర్తింపు పొందిందన్నారు. పూర్తిస్థాయి సొంతభవనాలతో, అధునాతనమైన లేబరేటరీలు, పూర్తిస్థాయి కంప్యూటర్ వ్యవస్థ, సీబీఎస్ఈకి అవసరమైన మౌలిక వసతులు, అత్యున్నతమైన బోధన వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన బోధన సిబ్బందితో ఈ గుర్తింపు సాధ్యమైంది అన్నారు. సీబీఎస్ఈ గుర్తింపుతో ఈ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యా ర్థులకు క్రమశిక్షణ, విలువలు, అత్యున్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమి స్తున్నామన్నారు. ఈ విషయంలో సహకరిస్తున్న తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎన్.సి.ఈ.ఆర్.టి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు,ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయం, సంక్షేమరంగాలకు నిధులు పెంచాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, సంక్షేమ రంగాలకు అవసరమైన మేరకు నిధులు కేటాయింపులు పెంచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువులు సబ్సిడీ రూ.4 వేల కోట్లు, ఫసల్ బీమాకు రూ.3 వేల కోట్లు గంత కంటే కోత పెట్టడం సరైంది కాదన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రేపాకుల వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోన, చిన్నం వీరమల్లు, తురక వీరయ్య, పాశం వెంకటనారాయణ, నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల త్రివేణి, శీలం వెంకన్న, ముషిని శంభయ్య, చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, గణపవరపు శీను, కిషోర్, ఇంటి తిరుపయ్య పాల్గొన్నారు.

చెరువులో వేసిన మోటర్లను తీసేయాలని రైతుల ఆందోళన



నవతెలంగాణ-చివ్వెంల


చెరువుల్లో వేసిన మోటర్లను తక్షణమే తొల గించాలని రైతులు గురువారం ఆందోళన చేశారు. మండల పరిధిలోని గుం జలూరు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు, దొడ్డుకుంట చెరువుల్లో కొం తమంది రైతులు అక్రమంగా మోటర్లు వేసి పొలాలకు పారించడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికే రెండు చెరువుల్లో నీరు అడుగంటి పోయాయని, సుమారుగా 200 ఎకరాలు పొలాలు ఎండిపోయే దశలో ఉన్నాయని అన్నారు. పొలాలు పొట్టకు వచ్చే దశలో కొంతమంది జేసీబీలతో చెరువులో కాల్వ తీసి నీటిని పెద్ద మోటార్లు వేసి నీటిని తీసుకుపోవడంతో బోర్లు పోయక, బావులల్లో నీళ్ల లేక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ బోర్లు తగ్గిపోవడంతో గ్రామస్తులకు నీటికి తిప్పలు ఏర్పడే ప్రమాదముందని తెలిపారు. పశువులకు తాగేందుకు నీరు లేక అల్లాడుతున్నాయని అన్నారు. తక్షణమే మోటార్లను తీసివేసి రైతుల పొలాలను చేతికి వచ్చేలా చూడాలని అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ది రాజశేఖర్, ఎక్కటి వెంకట్ రెడ్డి, కొనకంచి శ్రీనివాస్, బొల్లికొండ కనకయ్య, గోపి, వెంకన్న, నాగయ్య, వీరబాబు, సైదులు, గోపినాధ్ ఉన్నారు.

పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లర్ల అసోసియేషన్ కమిటీని కోరినారు. హుజూర్నగర్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో గురువారం నాలుగు మిల్లు డ్రైవర్స కార్మిక సంఘాలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జాయింట్ చర్చలు జరిగినాయి. సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో కార్మికులకు ఉన్న వేతనంపై నెలకి రూ.4 వేలు పెంచాలని కోరగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నవేతనపై నెలకి రూ.1500 పెంచుతామని చెప్పటంతో కార్మిక సంఘాలు ఒప్పుకోకపోవడంతో చర్చలు వాయిదా పడ్డాయని రోషపతి తెలిపారు. జరిగిన చర్చలపై అందరి కార్మికులకు చెప్పాలి అనంతరం కార్మిక సంఘాలు ఒకరోజు సెలవు (24 గంటలు) ఇవ్వమని యాజమాన్యాన్ని కోరగా తర్వాత చెప్తాం అని చర్చలు వాయిదా వేసినారు. ఈ చర్చల్లో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసరావు, గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, ఓరుగంటి నాగేశ్వరరావు, శ్రీనివాస్ కుక్కడపు, అనిల్ ప్రమోద్, శ్రావణ్, నాలుగు కార్మిక సంఘాల నాయకులు అందులో టి ఎస్‌టియుసి డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన ఎంకన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి కంకణాల రామయ్య, అంజి, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

వచ్చే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వెణారెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల లో పదవ తరగతి కి చెందిన 80 మంది విద్యార్థులకు క పరీక్ష ప్యాడ్లు,స్కేళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్కేళ్లు,పెన్నులు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వేణారెడ్డి కి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, స్టాఫ్ శ్రీనివాస్ రెడ్డి, సునీత, సుమతి, అరుణాభారతి, మంజుల, ఉపేందర్, విశ్వజ్ఞ చారీ, పుష్ప లీల, మధుసూదన్ రెడ్డి, పెర్సిస్ ప్రిస్కిల్ల, అరుణకుమారి, వెంకటేశ్వర్లు, రాధికా, శ్రీనివాస్, ఉమా, వెంకటేశ్వర్లు, జయప్రద, లక్ష్మి నారాయణ, పూర్వ విద్యార్థులు సంతోష్, సందీప్ పాల్గొన్నారు.

నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో భాగంగా లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన శిభిరాలు విజయవంతం అయినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియజేశారు. గురువారం వేపలసింగారం గ్రామంలో నిర్వహించిన నిక్షయ్ శివిర్ క్షయ నిర్ధారణ పరీక్షల శిభిరంలో ఆయన మాట్లాడుతూ ఏడు ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో నిర్వహించిన క్యాంపుల్లో క్షయ వ్యాధి లక్షణాలు కలిగిన అనుమానితులకు మరియు వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు 346 మందికి కల్లె పరీక్షలు నిర్వహించడమే కాక 70 మందికి సైట్ టీబీ టెస్టు 107 మందికి, ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించినట్లు, క్షయ వ్యాధి కలిగి పేదలైనటువంటి వారికి త్వరగా కోలుకోవడానికి పోషకాహార నిమిత్తం ఇద్దరు లింగగిరి ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు సీహెచ్ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరా రామకృష్ణలు రోగి చికిత్స కాలం ముగిసే వరకు నెలకు 800 రూపాయలు విలువ గల నిక్షయ్ పాత్ర కిట్స్‌ను అందించినట్లు తెలిపారు. ఒక క్షయ రోగి మందులు వాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్, సూపర్‌వైజర్ పద్మ, ఎల్‌టి రమేష్, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, హెల్త్ అసిస్టెంట్లు, ఇందిరాల రామకృష్ణ, యు. శ్రీనివాస్, సావిత్రి, స్వరూప, విజయ్‌కుమార్, వెంకన్న ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమనర్సయ్యను నియమించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమ నరసయ్యను నియమించాలని జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా కోదాడకు చెందిన వెంపటి వెంకటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నికకు సహకరించామని తెలిపారు. అదే విధంగా సంఘంలో రెండో ముఖ్య పదవి అయిన ప్రధాన కార్యదర్శి పదవిని సూర్యాపేట డివిజన్ కి కేటాయించాలని కోరారు. వర్తక వ్యాపార పరంగానే కాకుండా అన్ని రకాలుగా ముఖ్య కేంద్రమైన జిల్లా కేంద్రంకు అనేక మంది బీద, పేద ఆర్యవైశ్యులు వచ్చి ఇక్కడి ప్రముఖుల సహాయ సహకారాలు పొందుతున్నారని తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు అందరూ పట్టణంలో జరిగే అన్ని కార్యక్రమాలకు చేయూతనిచ్చి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఇమ్మడి సోమ నరసయ్యకు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించడం సబబుగా తాము భావిస్తున్నట్లుగా తెలిపారు.తమ అభిప్రాయాలను గౌరవించి జిల్లాలో సంఘ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.సూర్యాపేట డివిజన్ కు ప్రధాన కార్యదర్శి పదవిని కేటాయించకపోతే తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, తాటికొండ సీతయ్య, మీలా వంశీ, మంచాల రంగయ్య, కలకోట లక్ష్మయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, పబ్బతి వేణుమాధవ్, వెంపటి పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, వెంపటి శబరినాథ్, బిక్కు మల్ల కృష్ణ, గుండా శ్రీధర్, బెలిదే శ్రీనివాస్, వంగవీటి రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ చల్లా లక్ష్మయ్య, వెంపటి రవితేజ, చింత వెంకన్న, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, కర్నాటి వంశీ,భాను తేజ, తొప్పి అనిల్ కుమార్, బచ్చు పురుషోత్తం, పెనుగొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

కులగనన దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ భాష అన్నారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం పార్టీ పట్టణ బీసీ అధ్యక్షుడు పుప్పాల రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఆచరణను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపిస్తుందని భవిష్యత్తులో రాష్ట్ర వనరులను, సంపదను, కుల గణన సర్వే ప్రకారం అందించవచ్చునని రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ అవకాశాలను ఈ కుల గుణంకాలు ఎంతగానో ఉపయో గపడతాయని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇరిగేషన్, పౌరస రపాలన శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్కల చిత్ర పటాలకు గురువారం కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్‌లో పాలాభిషేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘం నాయకులు జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, చిట్యాల అమర్నాథ్ రెడ్డి, జక్కుల నరేందర్, తేజావత్ రాజా, కారింగుల వెంకటేశ్వర్లు, మొదల సైదులు, తెప్పని యలమంద, జక్కుల శంబయ్య, కంకణాల పుల్లయ్య,బోడ్డు గోవిందరావు, బెల్లంకొండ శీను, పెద్దబ్బాయి, కందుల వెంకటేశ్వర్లు, ఎస్కే ముస్తఫా, గంజి శివ, క్రాంతి కుమార్, యూసుఫ్, రాయల వెంకటేశ్వర్లు, పాలకూరి లాలు, చెనగాని బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్ల పూర్ణ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు

పిల్లుట్ల పూర్ణ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పిల్లుట్ల పూర్ణ(55) ఆయన పార్థీవ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు స్వతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు, కస్తూరి సైదులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సీపీఐ గ్రామ కార్యదర్శిలు ఎస్కే సాహెబలి, చిలువేరు ఆంజనేయులు, కట్టే కోల నాగేశ్వరరావు, బాలబోయిన రాంబాబు, పిల్లుట్ల కనకయ్య, దొడ్డ నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య మాధవరపు చిన్న వెంకటి, కొండా శివరామకృష్ణ, దొడ్డ రమేష్, కొడారు శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం ఫిబ్రవరి 07, 2025 www.navatelangana.com

జనావాసాల మధ్య అడవి దున్న



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని చిన్న కొండూరు గ్రామ శివారులో గురువారం అడవి దున్న కనపడడంతో భయాందోళనలకు ప్రజలు గురవుతున్నారు. గత కొద్దిరోజులే క్రితం ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో అడవి దున్న కనబడింది. అడవి దున్నని పట్టుకోవడానికి 25 మంది ఫారెస్ట్ అధికారుల బృందం ఒక డ్రోన్ సాయంతో పట్టుకోవడానికి ప్రయత్నించినా అడవి దున్న దొరకలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ అడవి దున్ననే చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ శివారులోకీ వచ్చిందని అనుమానం వ్యక్తం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు. ప్రజలకు ఎటువంటి హాని కలిగించకుండా అడవి దున్నని కచ్చితంగా పట్టుకుంటామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

ఉచిత అంబులెన్స్ ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి పుట్టినరోజులు పురస్కరించుకొని నారాయణపురం గ్రామానికి సమకూర్చిన ఉచిత అంబులెన్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు హైదరాబాదులోని నవీన ఆసుపత్రివారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సామాన్యుడిని మోసం చేసిన బడ్జెట్

- 50 లక్షల కోట్లకుపైగా బడ్జెట్‌లో సంపన్నులకు పెద్ద పీట
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్



నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్ర బడ్జెట్ సామాన్యుడిని మోసం చేసిందని, 50 లక్షల కోట్లకుపైగా బడ్జెట్‌లో సంపన్నులకు పెద్ద పీట వేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.జహంగీర్ విమర్శించారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భీమా రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం ఇచ్చి పూర్తిగా జీవిత భీమాను ప్రయివేటీకరణ చేశారని తెలిపారు. ఉపాధిహామీ నిధులు 83 వేల కోట్లకు కుదించి, క్రమేపీ ఉపాధిహామీని ఎత్తివేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు. వ్యవసాయరంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి 11వేల కోట్ల కోత విధించారని చెప్పారు. దళితులకు 16శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా ఐదుశాతం మాత్రమే కేటాయించారన్నారు. గిరిజనులకు కేవలం రెండుశాతం నిధులు కేటాయించారని తెలిపారు. మైనార్టీలకు 0.06 శాతం నిధులు కేటాయించారన్నారు. తెలంగాణలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో విఫలమయ్యారన్నారు. మూసీ పునరుజ్జీవం, గోదావరి జలాల అనుసంధానం కోసం నయా పైసా ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రజలపై బీజేపీ వైఖరిని నిరసిస్తూ గ్రామగ్రామాన సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపడ్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కృష్ణయ్య, మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, చింతల సుదర్శన్, మండలకమిటీ సభ్యులు పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, కొండె శ్రీశైలం, బోదాసు వెంకటేశం, మీసాల శ్రీను, చెరుకు లక్ష్మమ్మ రొడ్డ సోని, కొంతం సుశీల పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి: ఎమ్‌డి.పాషా

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా పిలుపునిచ్చారు. గురువారం పట్టణకేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డు చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల 8 గంటల పని దినాన్ని ఆంగ్లేయులు ఉన్న కాలంలో అమలైన సందర్భంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 12 గంటల పని దినాన్ని అమలుచేయడంలో



తహతహలాడుతుందన్నారు. స్వాతంత్ర్యం రాకముందు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక చట్టాలను నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కార్మికులకు 26వేల రూపాయలు కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్‌చేశారు. మున్సిపాలిటీలోని వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీ ప్రారంభించి, పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలకుంట్ల శివకుమార్, నాయకులు గజ్జెల రాజు, ఎల్లప్ప, నర్సింహా, చాంద్, అస్లామ్, కార్మికులు పాల్గొన్నారు.



ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించండి : దోనూరు నర్సిరెడ్డి

సంస్థాన్ నారాయణపురం: పేద, కార్మికవ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల అస్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించిందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టానికి సరైన నిధులు కేటాయించలేదన్నారు. ప్రతి ఇంటికో ఉద్యోగం, పేదలకు, రైతులకు, మధ్యతర గతి కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.రైతుబంధు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అమలు చేయాలన్నారు.నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు,పెన్షన్స్,ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మల్లేపల్లి లలిత, సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్ట రాములు, అయితరాజు గాలయ్య, మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ,కర్తాల భిక్షం, గుండు జంగయ్య,కూకుడాల మంగమ్మ, కేశిరెడ్డి జయమ్మ తదితరులు ఉన్నారు.

జిల్లా ఆర్‌బీఎస్‌కే సమీక్షా సమావేశం

- హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్‌బిఎస్‌కె బృందాలతో సమీక్షా సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై, మాట్లాడారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ఆర్బీఎస్కే ప్రోగ్రాం యొక్క అన్ని అంశాలను సమీక్షించడంతో పాటు, అనేక కీలక సూచనలు చేశారు. ఆర్బీఎస్కే బృందాలు రక్తహీనత (అనీమియా) గల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, క్రానిక్ రోగాలకు సంబంధించిన లైన్ లిస్ట్‌ను సిద్ధం చేయాలన్నారు. కళ్ల పరీక్షల మొదటి, రెండవ దశల అమలు తీరును సమీక్షించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ప్రతి పాఠశాలలో హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, హెచ్చి టెస్టింగ్ రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్బీఎస్కే బృందం సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి, బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పటానికి పాలాభిషేకం మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ కేబినెట్ తీర్మానం చేసి బీసీలకు 42 శాతం కేటాయించినందున సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అదేవిధంగా మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండపాండురంగయ్య గౌడ్ మరియు మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో శాంపిల్స్ తరలింపు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జూలూరు ఉప కేంద్రంలో క్షయ నిర్మూలనలో భాగంగా ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా స్పూటం కళ్లే లేదా తెమడ శాంపిల్స్ భువనగిరిలోని జిల్లా ఆసుపత్రికి పంపించారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ప్రాజెక్టులో భాగంగా మన మండలంలో గురువారం లాంచనంగా డ్రోన్ సేవలు ప్రారంభించడం జరిగింది. భారతదేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా దేశంలో నాలుగు రాష్ట్రాలలో ఒక్కొక్క కేంద్రంలో ఈ కార్యక్రమంను పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుంది. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ వారి సహకారంతో ఈ కార్యక్రమమును పోచంపల్లి మండలం జూలూరు డ్రోన్ సేవలు ప్రారంభించడం జరిగింది. ఈ సేవలోమండలంలో నిర్ధారించిన ప్రణాళిక ప్రకారం అన్ని గ్రామాలలో అందుబాటులోకి త్వరలో రానున్నాయి ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి చౌటుప్పల్ డాక్టర్ యశోద గారు, మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి గారు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి గారు, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత గారు, ఆరోగ్య ఉప కేంద్రం జూలూరు ఆరోగ్య కార్యకర్తలు భవాని సంధ్యారాణి టిబి నోడల్ పర్సన్ ఎంఏ బేగ్, లక్ష్మణ్ బాబు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని వినతి

నవతెలంగాణ-రాజాపేట

మండలం సింగారం గ్రామంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం కు చెందిన భూమి అక్రమ రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని కోరుతూ గురువారం గ్రామస్తులు, భక్తులు తహసిల్దార్ దామోదర్‌కు వినతి పత్రం అందజేశారు. సింగారం గ్రామానికి చెందిన కడవేరుగు ఉప్పలయ్య గతంలో 171 సర్వే నెంబర్‌లోని తనకు సంబంధించిన ఎనిమిదిన్నర గుంటల భూమిని అందులో ఉన్న చింత చెట్లను దేవాలయముకు అందజేస్తున్నట్లు 4 ఏప్రిల్ 2006 సంవత్సరంలో తన కుమారులతో సహా బాండ్ పేపర్‌పై లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు. దేవాలయానికి దానంగా ఇచ్చిన భూమిని దొంగ చాటుగా ఉప్పలయ్య విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు అందుకోసం స్లాట్ బుక్ చేసినట్లు వివరించారు. దేవాలయానికి సంబంధించిన భూమిని తాను రిజిస్ట్రేషన్ చేయబోనని హామీ ఇస్తూ వెంటనే విచారణ జరపాలని తహసీల్దార్ దామోదర్ ఆదేశించడంతో ఆర్ఐ నర్సింలు సింగారం గ్రామంలో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ సర్వే చేపట్టారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థుల ఇబ్బందులు

నవతెలంగాణ-రామన్నపేట

గత నాలుగు సంవత్సరాలుగా ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని టిఎస్ఎస్ఎఫ్ నకిరేకంటి గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులు అందక సామాన్య విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆవేదన, మనోవేదనను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది విద్యార్థులకు ప్లేస్మెంట్లో ఉద్యోగాలు వచ్చిన ఫీజ్ రియంబర్మెంట్ డబ్బులు కాలేజీలకు అందక యాజమాన్యం వారిని పూర్తి డబ్బులి చెల్లించమని, లేనియెడల మీ సర్టిఫికెట్లు ఇవ్వమని కరాకండిగా చెబుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అండగా ఉండాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చిన ఈ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఈ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని కోరారు.

4 నెలలుగా జీపీ సిబ్బందికి అందని వేతనాలు

నవతెలంగాణ-రాజాపేట

దేవుడు కరుణించినా పూజారి వరమివ్వనట్టుగా బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది 4 నెలల వేతనాలు అందలేదు. బేగంపేట గ్రామానికి ప్రత్యేక అధికారినిగా వ్యవసాయ శాఖ ఏవో పద్మజ కొనసాగుతుండగా ఐదు రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల విడుదల కోసం సంబంధిత కార్యదర్శి ఏవో ను కలిసే ప్రయత్నం చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది. కార్యదర్శి దేవమని వేతనాల విడుదల కోసం అవసరమైన సంతకాల కై రైతు వేదిక కార్యాలయం వద్దకు వచ్చినప్పటికీ మోక్షం కలగలేదు. గురువారం ఏవో ను పంచాయతీ కార్యదర్శి కలిసినప్పటికీ సంతకాలు పెట్టలేదు.మిగతా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు రావడం తమకు రాకపోవడం పట్ల బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన

నవతెలంగాణ-రాజపేట



కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో గురువారం ఉదయం తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణిలు విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం వేకువ జామున తహసిల్దార్ దామోదర్ చల్లూరు గ్రామంలో దేవేందర్ అనే 10వ తరగతి విద్యార్థి ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. తల్లిదండ్రులతో మాట్లాడి ఇష్టంతో చదువుతూ ఎస్ఎస్సి పరీక్షలో ఉత్తమ ఫలితం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వసంత, ఉపాధ్యాయ బృందం హిందీ పండిట్ కటకం నాందేవ్, గణిత ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, సోషల్ ఉపాధ్యాయులు సుశీల్ తదితరులు ఉన్నారు. బేగంపేట గ్రామంలో ఆవుల రాజేష్ ఇంటికి వేకువజామున వెళ్లిన ఎంపీడీవో నాగవేణి విద్యార్థి నైపుణ్యం పరిశీలించారు. ఉత్తమ ర్యాంకు పొంది బంగారు భవిష్యత్తు కి బాటలు వేసుకోవాలని కోరారు. ఎస్ఎస్సి పరీక్షలు సమీపిస్తుండడంతో మనోధైర్యంగా ఉండాలని ఎలాంటి జంకు లేకుండా పరీక్షలు రాయాలన్నారు. కాగా ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ గురుకుల పాఠశాలను సందర్శించాల్సి ఉండగా అనారోగ్య కారణంగా సెలవులో ఉండడంతో పాఠశాలకు విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమంలో పాల్గొనలేదు.



విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు

- హాజరైన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని అనంతారం గ్రామంలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మహాత్మా జ్యోతిబ పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత హాజరై, విద్యార్థులకు బాలల హక్కులు, లీగల్ సర్వీసెస్ యూనిట్ చిల్డ్రన్, మాదక ద్రవ్యాల వలన దుష్ఫలితాలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పి ఒ ఎస్ హెచ్ చట్టంపై సిబ్బందికి అవగాహన, పాఠశాలలో వసతులు, భోజనము పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా పారా లీగల్ వాలంటరీల సేవలను సమీక్షించి, తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

నవతెలంగాణ-చౌటుప్పల్

ముందస్తు జాగ్రత్తలతోనే ప్రమాదాలను నివారించవచ్చని చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ కె.యాదయ్య తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని లింగోజి గూడెంలోని దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులకు ఆయన రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం దివీస్ జనరల్ మేనేజర్ బి.బాలకిశోర్ మాట్లాడారు. కంపెనీ ఉద్యోగులు, కార్మికులు రోడ్డు భద్రత అవగాహన లేక ప్రాణాపాయం తెచ్చుకొని కుటుంబాలను ఆదుకోవాల్సిన వయసులో రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇన్స్ పెక్టర్ జంగయ్య, దివీస్ ప్రతినిధులు కె.శివప్రసాద్, భద్రత విభాగం అధికారులు ఉమామహేశ్, రంగారావు, దివీస్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా శతకటాభిషేకం

- హాజరైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఘనంగా శతకటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆధ్యాత్మిక భక్తి భావాలను పెంపొందించుకోవాలని ఉత్సవాలను ప్రశాంతంగా ఘనంగా జరుపుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల తడక వెంకటేశం, పోచంపల్లి పట్టణ దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ధర్మకర్త మండలి సభ్యులు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని యూపీఎస్ గౌస్‌నగర్ పాఠశాలకు ఆర్మీలో పనిచేసే కొంత వెంకటరామిరెడ్డి సుమారు రూ.25 వేల విలువగల ప్రింటర్‌ను ఆ పాఠశాల ప్రిన్సిపల్ సైదాకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు చీరక మల్లారెడ్డి, గడసందుల రవీందర్, అరిగే శంకర్, బండ బిక్షపతి, కొమ్ము మల్లయ్య, పల్లెర్ల శంకర్ , పాఠశాల ఉపాధ్యాయులు గడ్డమీది పాండు, చాట్ల సుధాకర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యపై పట్టు సాధించాలి

- అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



విద్యార్థులు విద్యపై పట్టు సాధించినప్పుడే ఉత్తీర్ణత శాతం పాఠశాలల్లో పెరుగుతుందని, యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో బుధవారం రాత్రి, విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలనలో భాగంగా, విద్యార్థి బండి హేమంత్ యొక్క ప్రగతిని పరిశీలించి స్టడీ చేర్,ప్యాడ్ అందజేశారు. సందర్భంగా విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు భూషిపాక రాములు, కర్నె చంద్ర శేఖర్,సంధ్య అరుణ కుమారి, సత్యనారాయణ, రేణుక, శైలజ, పి ఈ టి నాగలక్ష్మి,తల్లిదండ్రులు మల్లేష్, అలివేలు తదితరులు పాల్గొన్నారు. ఇంటి వద్ద విద్యార్థి విద్యాభ్యాసన కార్యక్రమాన్ని అలేరు పట్టణంలో తాసిల్దారు అంజిరెడ్డి అంబేద్కర్ నగర్లో విద్యార్థి ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించారు. విద్యార్థులు చదువుకునేలా సరైన ప్రోత్సాహం అందించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలని కోరారు. పలువురు ఉపాధ్యాయులు పట్టణంలోని వివిధ కాలనీలలో విద్యార్థులను కలిశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా



- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య


నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని వర్గాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని ఈ నెల 10న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో వ్యవసాయ కూలీల స్థితిగతులను అధ్యయనం చేస్తూ, సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తు పథకాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తుందని విమర్శించారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించవలసిన గ్రామీణ ఉపాధి చట్టానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, ఓబీసీలకు, మహిళలకు తగిన నిధులు కేటాయిస్తే వారు అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని దానిని బిజెపి విస్మరించి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు నిధులు కేటాయిస్తూ ఊడిగం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారని అందులో భాగంగానే ఈ నెల 10న వేలాది మందితో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మండల నాయకులకు కే . ఆంద్రయ్య , కే. నర్సింహ, కే. స్వామి, కే. పెద్దమ్మ కే. సునంద, కే మైసమ్మ, పి రేణుక, ఎస్. లక్ష్మమ్మ, కే. చంద్రమ్మ, వై. సావిత్రి, ఎస్. సంతోషలు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి



శివారెడ్డి గూడెం నుండి దంతూర్ వంకమామిడి గ్రామాలకు వెళ్లే దారిలో బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 2019లో వర్షాలు వచ్చిన సందర్భంగా వంతెన కొట్టుకుపోయి వాహనదారులకు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బడ్జెట్ కేటాయించగా 2022లో పనులు ప్రారంభించి ఇప్పటివరకు పిల్లర్లను కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నుండి నీరు పోయేందుకు పైపులను ఏర్పాటు చేయడంతో రోడ్డు వెడల్పు తక్కువ అయిందని, మొత్తం రాళ్లు ఉండటం వల్ల వెడల్పు తక్కువ ఉండడం వల్ల ప్రమాదాలు జరిగి వాహనదారులకు గాయాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి పనులు ప్రారంభించి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు బ్రిడ్జి పనులను నత్త నడక నడుస్తుంటే సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగాఉన్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి పనులు వేగవంతం చేసి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని పనులు వేగవంతం చేయాలని పూర్తి చేయకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య, నాయకులు వీరారెడ్డి, జనార్దన్ రెడ్డి, అలీ యాదిరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటనతో రైతు జేఏసీ నిరసన

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలానికి సాగునీరు సాధించేవరకు అఖిలపక్ష ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ తెలిసి చెప్పారు. గురువారం నిరసన కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. రైతు జేఏసీ జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకులజస్వంత్ ఆధ్వర్యంలో జేఏసీ కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి అఖిలపక్ష నాయకులతో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, సాధనబోయిన శంకరయ్య, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య చలమల్లపల్లి లక్ష్మణ్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, సింగారం మాజీ సర్పంచ్ కరుణాకర్, బోనాల వెంకటయ్య, నీల బిక్షపతి, ఉపేందర్ సింగ్, రైతు డైరెక్టర్ గుర్రం నర్సింలు,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మహిళా రైతులు, అనేకమంది రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

చేనేత హస్తకళ ప్రదర్శన అమ్మకం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడటౌన్

మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల టిటిడి కళ్యాణమండపం నందు ఏర్పాటు చేసిన చేనేత హస్తకాల ప్రదర్శన మరియు అమ్మకమును వారు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడి ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్‌లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి ఈనెల 20 వరకు 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణ్ చౌదరి, వినోద్‌కుమార్, వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, జగనీ ప్రసాద్, గరణే శ్రీనివాసరావు, ఆగిర్ మధు, బెలీదే భరత్, చల్ల అశోక్, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, పబ్బ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

10న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన ప్రజా వ్యతి రేకమైన బడ్జెట్ కు నిరసనగా ఈనెల10 న ఇందిరా పార్క్ దగ్గర జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం పెన్ పహాడ్ మండలం లోని సత్య ఫంక్షన్ హల్ లో జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఇది ప్రజా వ్యతిరేకమైనదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక, కర్షక , వ్యవసాయ కార్మికులను వ్యతిరేకమైనదిగా ఉందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలు కు నిధులు కుదింపు చేస్తూ మధ్య తరగతి పన్ను రాయితీ ఇచ్చి మొత్తం బడ్జెట్ సర్వ జనీతమైందని చెప్పటం సిగ్గు చేటన్నారు. ప్రజా పాలన, గ్రామ సభలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులు పేర్ల లిస్టు చదివినారే తప్ప ప్రజలకు పథకాలు అందిన దాఖలాలు లేవని అన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలపై ఆ పార్టీ ఆధ్వర్యంలో సాగు నీరు ' తాగు నీరు కోసం ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశానికి ఐతబోయిన సత్యం అధ్యక్షత వహించగా జిల్లా కమిటి సభ్యులు దనియాకుల శ్రీకాంత్, వీరాబోయినా రవి, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రణపంగి కృష్ణ ,మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు, నెమ్మాది ఆడివయ్య, ఇరుగు రమేష్, దనియాకుల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాదును విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవ తెలంగాణ -నకిరేకల్



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. గురువారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం బహు రోజు ఇందిరా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను విమర్శించారు. బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, చెన్నబోయిన నాగమణి, గింజల లక్ష్మి, ఒంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య అక్కినేపల్లి సైదులు, ఎరకలి అంజయ్య, పాలడుగు పరమేష్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈ నెల 15న జరగనున్న గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి ఐచ్చిక సెలవు దినం కాకుండా సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత సంవత్సరం జయంతికి పెండింగ్ లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సారి జయంతికి మరో వారం రోజులు ఉన్నప్పటికీ ఇప్పటికి నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదంచడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ విభాగం పట్టణ అధ్యక్షులు పిడమర్తి రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొత్త బస్టాండ్ జగ్జీవన్ రావు విగ్రహం ముందు వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి , రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాల అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణు గోపాల్, బైరు శైలేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పిడమర్తి ఉపేందర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జావీద్ బేగ్, ,చింత వెంకన్న,బొజ్జ ప్రవీణ్, బోళ్ల చందు, సురేష్, రాములమ్మ, సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్, పాపయ్య, ముజ్జు భాయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

రాడ్ బెండింగ్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ రాడ్ బెండింగ్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా పంతంగి కృష్ణ గెలుపొందారు.గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో సాయిని వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో 31 ఓట్ల తేడాతో దాసరి నగేష్ పై కృష్ణ గెలుపొందిన్నారు. గెలుపొందిన పట్టణ అధ్యక్షుడు కృష్ణను డివిజన్ తాపీ పనివారాల సంఘం అధ్యక్షుడు వల్దాసు (రెబల్) శ్రీను అభినందించి ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రాడ్ బెండింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాడ్ బెండింగ్ పట్టణ అసోసియేషన్ నాయకులు సురేష్, ప్రశాంత్, జానీ, కళ్యాణ్, ఎండి పాషా, వీరబాబు, మనోజ్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

నోముల కోటయ్య యాదవ్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఏఎస్ఐ నోముల కోటయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పార్థీవ దేహానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నం, వార్డ్ మెంబర్ వెల్జాల నాగరాజు, నోముల వెంకన్న, నోముల గోవిందరాజు, మాచర్ల శేఖర్, మధు, యాదగిరి, గణేష్, లెనిన్, నాగరాజు, నవీన్ రాజశేఖర్ పాల్గొన్నారు

కోటయ్య మృతికి బీఆర్ఎస్ సంతాపం

నోముల కోటయ్య మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, వెంకటాద్రి, కేశవ రాజు, మాద నగేష్, విజయ్, వెంకటయ్య ఉన్నారు.

15 సేవలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంజారాల ఆరాధ్యదైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి రోజు ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్ కోరారు.గురువారం మిర్యాలగూడలో జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రోజు బంజారా ఉద్యోగ,ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహారాజ్ జయంతి రోజున వేడుకలు ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని,జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించేందుకు తక్షణం నిధులు మంజూరు చేయాలని కోరారు.సమావేశంలో బంజారా సంఘం నాయకులు మాన్య నాయక్,రవి నాయక్,మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్కసారక్క ఆలయం వద్ద సదుపాయాలు కల్పించాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టిచలిమ వద్ద చిన మేడారం గా పిలువబడే సమ్మక్కసారక్క ఆలయం వద్ద మెరుగైన సదుపాయాలు కల్పించాలని సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి కి ఆలయ ధర్మకర్త గుంజా అంజమ్మ కార్యదర్శి నాగపురి లక్ష్మి రామస్వామి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఈ నెల 12 నుండి15 వరకు జరుగు జాతర జరుగుతుందని అమ్మవారు వెలసిననాటి నుండి పూజారులుగా ఉంటూ ఆ తల్లులనే ఆరాధిస్తూ దేవస్థానం గద్దె పక్కననా నివాసం నిర్మించుకొని ఎన్నో సంవత్సరములుగా అమ్మవారలకు అర్చన చేస్తూ జీవిస్తున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం జాతరకు అధిక సంఖ్యలో వచ్చే భక్తుల సౌకర్యార్థం సమ్మక్క సారక్క గద్దెల చుట్టు ప్రదక్షణాలు చేయుట కొరకు సిసి, బండలు,జాతరకు వచ్చే భక్తులకు స్నానానికి, త్రాగునీటి వసతి కల్పించాలని కోరారు.

విద్యార్థులకు వ్యూహాత్మక ప్రణాళిక అవసరం

నవతెలంగాణ-పెద్దవూర

పదవతరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాల వ్యూహాత్మకమైన ప్రణాళిక అవసరమని ఉత్తమ ప్రేరణ మరింత అవసరమని వరల్డ్ రికార్డ్ మైండ్ పవర్ స్పీకర్ టి.వేణుగూపాల్ రెడ్డి అన్నారు. గురువారం 1993 పదవతరగతి జెడ్పిహెచ్ ఎస్ పూర్వపు విద్యార్థి బోయ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ పై సమర్థవంతంగా ఎలా చదువుకోవాలో నేర్చుకోవడానికి ప్రేరణాత్మక దశలగురించి అవగాహన కల్పించారు.బోర్డు పరీక్షలు అంటే ఆషామాషీగా జరిగే పని కాదు. విద్యార్థులు అంతర్ దృష్టితో , వారి లక్ష్యాలపై దృష్టి పెట్టాలి. అప్పుడే వారు బోర్డు పరీక్షలలో రాణించగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, ఉపాధ్యయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 'సే నో టు డ్రగ్స్' ప్రచారంతో కూడిన క్యాలెండర్‌ను నల్గొండ పట్టణం గురువారం దొడ్డి కొమరయ్య భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల.నరేష్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ నిర్మూలన కోసం యువతని చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఈ గంజాయి డ్రగ్స్ మహమారని నిర్మూలించడానికి ప్రభుత్వంతో పాటు డీవైఎఫ్ఐ గా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షలు పాలాధి.కార్తీక్, సహాయ కార్యదర్శి కార్లపూడి రాము,పట్టణ కమిటీ సభ్యులు రఘువరన్,కిరణ్, మహేష్, సురేష్, మనోహర్, లక్ష్మణ్, శివ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్టు ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-చండూరు

కాటమయ్య రక్షణ కిట్టును ప్రతిగీత కార్మికుడు ఉపయోగించుకోవాలని, చండూరు ఎక్సైజ్ఎస్సై స్వాతి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని పుల్లెంల, కొండాపురం గ్రామాల్లోగీత కార్మికులకు సేఫ్టీ మోకులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గీత కార్మికుడు సేఫ్టీ మోకులు ఉపయోగించడం వలన ప్రమాదలు జరగకుండా ఉంటుందని వారు తెలిపారు. కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టు ఒక వరమనివారు కొనియాడారు. కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులకు సేఫ్టీ మొకులు ఇస్తారని తెలిపారు.గీత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందించడం పట్ల గీత కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారని వారు తెలిపారు.కార్మికులకు రెండో విడత సేఫ్టీ మోకుల ట్రైనర్స్ వెంకన్న, వీరయ్య, సత్తయ్య, శంకర్ఆధ్వర్యంలో60మందికిగీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, బీసీ సంక్షేమ శాఖఅధికారి రామారావు, రాకేష్, ఎక్సైజ్ సిబ్బంది ఎండి.ఆసిఫ్ అలీ,గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో యువతలో నూతన ఉత్తేజం

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-హాలియా



క్రీడలతో యువతలో ఉత్తేజం కలుగుతుందని క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిషన్ పరివర్తన్- యువత తేజం కార్యక్రమంలో భాగంగా గురువారం హాలియా లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడలతో గ్రామీణ యువతకు, పోలీసులకు మధ్య స్నేహ భావం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత సక్రమ మార్గంలో ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.క్రీడలతో మానసిక ఉల్లాసం తోపాటు శరీర దారుఢ్యం పెరిగేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకావాలన్నారు. మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో బాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 370 టీం లు నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరందరికి మండల, డివిజన్ పరిధిల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు హాలియా సీఐ జనార్దన్ గౌడ్ ఎస్సైలు గోపాలరావు, ప్రసాద్ మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సేల్ డీడీలు రద్దుచేసి హక్కుదారులకు అప్పగించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవిన్యూలోని తండాలో ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను విక్రయాలు జరిగాయని, ఎల్‌డిడిలు రద్దు చేసి అసలైన హక్కుదారులకు భూములు అప్పగించాలని, మాజీ ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూ కబ్జాలు ఎపిసోడ్లుగా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో కొలనుపాక లో భూ కబ్జా బాగోతం బయట పెట్టామని, తాజాగా ఆలేరు రెవెన్యూ తండా లో బీర్ల ఐలయ్య భూ దందాలకు తెరలేపాడని ఆరోపించారు. 1996లో 16 ఎకరాలు కొందరు ఎస్టీ లకు అసైన్డ్ భూములు కేటాయించారని, అందులో రెండు ఎకరాల భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మారని, అందులో కొన్ని ఎకరాలు నవంబర్ 2024లో కుమార స్వామి, బాలరాజు అనే వ్యక్తులకు జీపిఏ చేశారని అన్నారు. వారిద్దరి పేరిట జీపిఏ అయిన కొన్ని రోజులకే ఆ భూములను అమ్మేశారని, అసైన్ మెంట్ భూములు అమ్మడానికి కొనడానికి వీలు లేదని తెలిపారు. కొన్నవారు కూడా ఐలయ్య బంధువులే అని ఆరోపించారు. చదువురాని అమాయక గిరిజనుల భూములపై ఎమ్మెల్యే కన్నేసి భూ దందా చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి భూదందాల ఐలయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతామని పేర్కొన్నారు.

మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

గెలుపోటములు సహజం: డీఎస్పీ శివరాంరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలకేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఆవరణలో గురువారం స్థానిక ఎస్సై డి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ తరఫున మిషన్ పరివర్తన్ -యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడాపోటీలను డీఎస్పీ శివరాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలలో గెలుపోటములు సహజమని, ఓడిన జట్లు గెలిచిన జట్టు నుండి మెలకువలు నేర్చుకుని తిరిగి గెలవడానికి ప్రయత్నించాలన్నారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలంటే ప్రతి విద్యార్థి, పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ లాగా తమ వంతు బాధ్యతగా ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు మీదృష్టికి వస్తే సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు చేరవేయాలని కోరారు. ఎంఈఓ కూకుట్ల నరసింహ మాట్లాడుతూ పంటకు చీడపురుగు ఎలా నాశనం చేస్తుందో డ్రగ్స్ కు అలవాటైనా యువత సమాజాన్ని పాడు చేస్తుందని, అలాంటి వారిని ముందుగానే గుర్తించి మత్తుకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన గురువుల పైనఉందన్నారు. అనంతరం హెచ్ఎం రాములు, ఎస్సై డి. క్రాంతి కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ ప్రమాదంలో ఒకరు మృతి ఒకరి గాయాలు

నవతెలంగాన-చిట్యాల

బైకు పై నుండి కిందపడిన ఘటనలో ఒకరు మృతి మరొకరు గాయపడిన సంఘటన గురువారం మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయచూరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన యోరిగేరా గ్రామానికి చెందిన హినప్ప రాజు 22, స్నేహితుడు మల్లేష్ 20 నాయక్ తండ్రి రామయ్య, ఇద్దరు కలిసి కేఏ 36 ఈ ఎక్స్ 48-71 బైక్ పై విజయవాడ కనకదుర్గ గుడికి బయలుదేరారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న రైలింగ్కు బైకు తాకడంతో హినప్ప రాజు రోడ్డుపైన కిందపడి బలమైన గాయాలు కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. అతని స్నేహితుడు మల్లేష్ నాయక్ కాళ్ళకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు తల్లి హెూనప్ప నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కె మల్లయ్య తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్కట్‌ల్లి

మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన చిగుళ్ల సైదులు యాదవ్ మంగ గారి కుమార్తె కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో నార్కెట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ యువజన కాంగ్రెస్ నాయకుడు సిరగోని నాగరాజు యాదవ్ నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము

మట్టపల్లి మహాక్షేత్రము, మఠంపల్లి మండలం, సూర్యాపేట జిల్లా

టెండర్- కం- బహిరంగ వేలము ప్రకటన

లేఖ నెం. 24/ఎస్.యల్.యన్.యస్.డి/2022 — తేదీ : 06.02.2025.

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన ఈ క్రింది తెలుపబడిన వేలము ది:11-02-2025 మంగళవారం రోజున మం॥ 2:00ల నుండి దేవాలయ ప్రాంగణం నందు దేవాలయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడును.

వేలం వివరములు

క్ర.సం.	వేలము వివరములు	డిపాజిట్ డి.డి	కాలపరిమితి
1.	కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు	1,00,000/-	01-03-2025 28-02-2026

కావునా పై తెలిపిన టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెం: 9494855713 సంప్రదించచగలరు.

ఇట్లు

చెన్నూరు విజయ్‌కుమార్, అనువంశిక ధర్మకర్త — సిరికొండ నవీన్, కార్యనిర్వహణాధికారి

సర్టిఫికేట్స్ పోయినవి

నేను అనగా వంగూరి ప్రశాంత్ కుమార్ తండ్రి జాన్ వయస్సు: 35 సం॥ గ్రామంలో టి.బి. పాలెం కోదాడ సూర్యపేట జిల్లాకు చెందిన నేను 25-01-2025 నాడు తమ్మర నుండి శాంతినగర్ ద్విచక్రవాహనం పై వెళ తుండగా సర్టిఫికేట్ కవర్ జారి పడిపోయినది. ఆ కవర్‌లో 10వ తరగతి మెమో 1 నుండి 10 వ తరగతి వరకు స్టడి కండక్ట్స్, ఇంటర్ మెమో, స్టడీ కండక్ట్, టీసీలు కలవు. దొరికిన వారు సెల్ 9381370361,9010152572 గల నెంబర్ల కు తెలుపగలరు.

మహారాజ శ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, దేవరకొండ

ఓ.యస్.నెం. 388/2023

గుండాల కళావతి ...వాది

మరియు

బచ్చనబోయిన వెంకటయ్య & మరొకరు .... ప్రతివాదులు,

నోటీసు

To. D-1 :- బచ్చనబోయిన వెంకటయ్య S/0. సత్తయ్య, వయస్సు: 57 సం:లు వృత్తి: వ్యవసాయం R/o. ఇంటి నం. 20-335/16, హనుమాన్‌నగర్, దేవరకొండ, నల్లగొండ జిల్లా, **D-2**:- నల్లగాసు విజయ్ కుమార్ S/o. జాన్, వయస్సు: 37 సం:లు, వృత్తి: వ్యాపారం R/0.ఇంటి నం. 20-440/20/1, హనుమాన్ నగర్, దేవరకొండ, నల్లగొండ జిల్లా,

@ @ @

ఇందుమూలముగా పైన చూపిన ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా పై దావా లోని వాది అయిన గుండాల కళావతి W/o. శ్రీనివాస్ వయస్సు: 37 సం:లు, వృత్తి: వ్యవసాయం, R/o. ఇంటి నెం. 18-580, శాంతినగర్, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా గారు పై ప్రతివాదులపై PERPETUAL INJUNCTION కొరకు O.S. No. 388/2023 ద్వారా మీ మీద గౌరవ మహారాజ శ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, దేవరకొండ వారి కోర్టులో దావా వేసి వున్నారు. అట్టి దావా తేది 12-02-2025 రోజున వున్నది.

పైన తెలిపిన ప్రతివాదులు అయిన మీకు చాల సార్లు కోర్టు నుండి సమన్లు దావా కాపీలను పంపించడము జరిగినది కాని మీరు సమన్లు వచ్చినపుడు ఉద్దేశపూర్వకంగా పై చూపిన అడ్రస్ లో ఉండక పోవడం వలన సమన్లు తామీలు కావటము లేదు. కావున కోర్టు వారి అనుమతితో ఈ పత్రిక ద్వారా మీకు తెలియ జేయడము ఏమనగా, మీరు తేది 12-02-2025 రోజున దేవరకొండ లోని గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దేవర కొండ వారి కోర్టుకు మీరు స్వయముగా కాని న్యాయవాది ద్వారా కాని హాజరు అయి మీ యొక్క అభ్యంతారాలను కాని ఆక్షేపణలను కానీ తెలుపుకోగలరు, లేనిచో మీ తరపు ఎటువంటి అభ్యంతారాలు కాని ఆక్షేపణలు కాని లేవని భావించి, గౌరవ కోర్టు వారు తదుపరి ఉత్తర్వులు జారి చేయుదురు.

(మహారాజ శ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, దేవరకొండ గారి అనుమతి తో)

MD. MUSHTAQ AHMED
ADVOCATE, M.A.LL.B.
E. No. TS/1829/2010,
Devarakonda,
Nalgonda Dist
Cell:9848230304

డాక్యుమెంట్లు పోయినవి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వలిగొండ గ్రామపంచాయతీ పరిధి లోని సర్వేనెంబర్ 509 ఓపెన్ హౌస్ ప్లాట్ డాక్యుమెంట్ నెంబర్895/1988, 1243/1990 గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ గోకారం గ్రామం నుండి ఆటోలో వలిగొండ కు వస్తుండ గా పోయినవి. దొరికిన వారు గంజి లక్ష్మమ్మ భర్త నరసింహ, గ్రామం గోకారం మండలం వలిగొండ జిల్లా యాదాద్రి భువనగిరి సెల్ నెంబర్:7569853265 కు అందజేయగలరు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT NAKREKAL
O.S.NO: 157 OF 2020

Between:-
Mannem Yellaiah (Since died) and others ...Plaintiffs

AND

K. Rajashekar Reddy and others ...Defendants

To,
Defendants
01) K.Rajashekar Reddy S/o Ramachandra Reddy, Age:53 Years, Occ: Business, R/o Plot No. 101, Rams Residency, SBHC colony, Saidabad, Hyderabad.
02)K. Sujatha, S/o Venkateshwarlu, Age: 48 Years, Occ: House Hold, R/o H.No. 5-11-290/2,. Shanthi nagar, Nalgonda Town and Dist.

Take notice that the above named Plaintiff filed the above suit for relief of perpetual injunction against you and the said case is posted to 24-02-2025, for your appearance in the above case therefore your hereby directed to appear in persons or through advocate duly instructed before the Hon'ble Court at Nakrekal on 24-2-2025 at 10-30 A.M. without fail, if you failed to appear before the Hon'ble Court otherwise the matter will be decided against You as per Law.

"By Order of the Court"

MD. HAFEEZ
TS/2250/1999
ADVOCATE - NAKREKAL
Ph.No.9849586574

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS(O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)AT: NALGONDA DISTRICT
A.A.C F. NO.MNL/NLG/483/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen/Managing Director Bachu Srinivas.
...Disputant

AND

Lingala Shailaja & Others
1.Lingala Shailaja,W/o. Gumshavali, aged 33 years Occ:House Wife R/o.H.NO:1-4-249/102/1/ B/19/2/A, Near Akshara concept school,Balaji Nagar Suryapet
2. Katla Ravi kumar, S/o.Ramulu, aged 50 years Occ:School Asst, R/o.H.No.1-2-270/87/30 Krishna Nagar Colony, Suryapet.
3.Pathulothu Ramesh, S/o.Vasram, aged 41 years, Occ:School Asst R/o.H.No.1-6-102/3/0/2,Krishna Nagar colony,Suryapet
4.Lingala Gumshavali, W/o.Ramulu ,aged 36 years Occ:Business R/o.H.NO:1-4-249/102/1/B/19/ 2/A, Near Akshara concept school, Balaji Nagar,Suryapet
5.Manupuri Srinivas,S/O.Bixam ,aged 51Years,Occ: Business, R/O: 1-4-141/6/A/1, Behind Raman Concept School,Suryapet
....OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/Arbitrator at Nalgonda. In person or by pleader duly on 19-02-2025 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS(O/O DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)AT: NALGONDA DISTRICT
A.A.C F. NO.MNL/NLG/482/2024

Between:
M/s.Bhanupuri chit funds (p) Limited, Suryapet Rep.by its Foremen/Managing Director Bachu Srinivas.
...Disputant

AND

Lingala Shailaja & Others
1.Lingala Shailja w/o. Gumshavali, aged 34 years, Occ: Business, R/o. H.NO:1-4-249/102/1/B/19/2/A, Balaji Nagar, Suryapet,Town& District.
2.Gattigundla Durgaiah, S/o. Badraiah, aged 54 years Occ: School Asst , R/o.H.No:1-2-270/87/30,Krishna Nagar Colony, Suryapet Town & District.
3.Katla Ravi kumar, S/o.Sriramulu, aged 51 years Occ: Head Master, R/o. Krishna Nagar Colony , Suryapet Dist.
4.Palsa Ramesh, S/o.Krishnaiah, aged 39 years, Occ:Lineman ,R/o H.NO:6-77/2,Enubamula village, Kethepally Mandalam Suryapet dist.
5.Manupuri Srinivas, W/o.Bixam, aged 49 years, Occ:Lic Agent Vil: mukkududevipally. Suryapet, Dist.
6.Gattigundla Venkanna, S/o. Bhadraiah, aged 52 years, Occ: Conductor Suryapet, R/o.1-1-452/1 , Nehru Nagar, Suryapet Dist.
7.Lingala Gumashavali S/O. Ramulu, aged 35 years, Occ: Business, R/o.H.NO:1-4-249/102/ 1/B/19/2/A, BalajiNagar, Suryapet, Town& District
....OPPONANTS

Whereas the above named disputant filed the dispute against all the opponents non payment of subscription Us.32 of chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of chits/Arbitrator at Nalgonda. In person or by pleader duly on 19-02-2025 at 11.00 A M., into showcase why the application should not be complied with that we may cause for to be done. Also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed on its merits as exparty.

//BY order the Dy.Registrar of chits/Arbitrar Nalgonda Town and Dist.//

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

రిజర్వేషన్లపై టెన్షన్

- నెగ్గేందుకు వ్యూహాలు
- పంచాయతీలో పెరిగిన ఆశావాహులు



నవతెలంగాణ-చండూరు

ఇప్పటినుంచే ప్రజలతో మమేకం నియోజకవర్గంలోని ఆయా మండలాలలో గ్రామపంచాయతీలో స్థానిక ఎన్నికల సందడి మొదలయ్యింది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండదంతో.. ఇప్పటినుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో ప్రేమగా పలకరింపులు ప్రారంభించారు. రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందని.. ఎవరికి వారే ప్రచారాలు చేసుకుంటున్నారు. ప్రజలతో మమేకమై ఓట్ల రాజకీయానికి తెరలేపారు.

మునుగోడు నియోజకవర్గంలో త్వరలో గ్రామ పంచాయతీలు, వార్డు మెంబర్ల ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈసారి పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? లేక కొత్త రిజరే షన్లు ప్రకటించి మారుస్తారా! అనేదానిపై సంసిద్ధంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు. గ్రామాల్లో సామాజిక వర్గాలను బట్టి వివిధ రాజకీయ పార్టీల నాయ కులు రిజర్వేషన్లను అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్ల విషయం తెలిస్తే గ్రామాల్లో పోటీ చేయడానికి రాజకీయ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీలో ఉండాలా లేదా వేరే పార్టీలో జంప్ కావాలా అనే సంసిద్ధంలో కొంతమంది రాజకీయ నాయకులు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరికొంతమంది పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు ఓటర్లను పలకరిస్తున్నారు. గ్రామకూడళ్లలో, చాయ్ హెూటల్ వద్ద పంచాయితీ ఎన్నికల విషయంపై జోరుగా చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచులుగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆ పార్టీలో నాయకులు స్థానిక సంస్థ పై ఎన్నికల జోష్ పెంచుకున్నారు.



గతంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలుగా ఎక్కువ మంది బీఆర్ఎస్ కే చెందిన వారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసారైనా స్థానిక ఎన్నికలలో తమ కు పదవి యోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవుల పై ఆశలు పెంచుకొని వివిధ పార్టీల నాయకులు పార్టీల పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో ఆశావాహులు ఉన్నారు.

ఎవరికి కలిసి వస్తుందో..

అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని ఆ పార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేండ్లు పాటు అధికారంలో ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం కలిసొస్తుందని కాంగ్రెస్ లోని ఆశావాహులు ఉన్నారు. ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక పోవడం వంటి అంశాలను ప్రజ ల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టు సాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ మద్దతుతో ఎవరెవరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు.

నియోజకవర్గంలో ఓటర్లు ఇలా ..

1, చౌటుప్పల్ మండలంలో మహిళల ఓట్లు 32617, పురుషుల ఓట్లు 32204 మొత్తం 64, 822 ఓటర్లు ఉన్నారు.

2, నారాయణపురం లో మహిళలు 19,812, పురుషులు20,003 మొత్తం 39,815 ఓటర్లు ఉన్నారు.

3, మునుగోడు మండలం లో మహిళలు 18,915, పురుషులు 18,854, మొత్తం 37769 మొత్తం ఓటర్లు ఉన్నారు.

4, చండూరు మండలం లో మహిళలు. 17,754, పురుషులు17,608 మొత్తం 35,363 మొత్తం ఓటర్లు ఉన్నారు.

5, మర్రిగూడెం మండలంలో మహిళలు 15,519, పురుషులు15,046, మొత్తం 30565 మొత్తం ఓటర్లు ఉన్నారు.

6, నాంపల్లి మండలం లో మహిళలు 18,350, పురుషులు 17,743. మొత్తం 36,094 ఓటర్లు ఉన్నారు.

7, గట్టుప్పల మండలంలో మహిళలు 7,740, పురుషులు 7,794 .మొత్తం 15,534 ఓటర్లు ఉన్నారు

నియోజకవర్గంలో మొత్తం ఓట్లు..2,59,962 ఉన్నాయి.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి హంతకులను శిక్షించాలి

- బంటి కుటుంబానికి రక్షణ కల్పించాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని కుల దురంహకార హత్య చెసిన నిందితులను కఠినంగా శిక్షించడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఇటీవల కుల దురహంకార హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం స్థానిక బంటి ఇంటికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య కి కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కులం పేరుతో హత్య గావించబడ్డ బంటి కుటుంబాన్ని నేటి వరకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలు పరామర్శించకపోవడం అన్యాయం అన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేశామని పోలీసులు చెప్పుతున్నప్పటికి తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో బైక్ పై వచ్చి రెండు కోట్లు ఇస్తామని కేసు విత్ డ్రా చేసుకోవాలని లేకపోతే చంపేస్తామని బంటి తండ్రిని బెదిరింపులు చేసిన దానిపై నేటికీ ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.బంటి హత్య కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంటి ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని తెలిపారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అన్ని దళిత సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలవల్ల హస్సేన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు ,మాల మహానాడు జిల్లా నాయకులు వీర్జాల వేణు,కట్టా సైదులు ,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి, నాయకులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా మహాసభల కరపత్రల ఆవిష్కరణ
- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 17,18 తేదీల్లో నల్గొండలో జరిగే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ కోరారు. గురువారం మహాసభల కరపత్రాలను డివిజన్ కేంద్రంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేకమైన విద్య రంగా సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం నాలుగు నెలలు అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విద్యార్థులకు మూడేండ్ల నుండి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మాహసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు. ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్ ప్రసన్న, వీరన్న ,సంపత్ ,మణి, అనిల్ ,అఖిల్ ,బన్నీ పాల్గొన్నారు.

జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా బయన్న

నవతెలంగాన-చిట్యాల

నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా చిట్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు యేళ్ల భయ్యన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడలో ఇటీవల టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అందులో భాగంగా జిల్లా కార్యవర్గంలో చిట్యాల మండలానికి చోటుదక్కగా సీనియర్ జర్నలిస్టు యేళ్ళ భయ్యన్న ఉపాధ్యక్షుడిగా సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భయ్యన్న మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తామని మండల స్థాయిలో ఉన్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. జిల్లా కార్యవర్గంలో తనకు చోటు కల్పించిన, సహకరించిన యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కలిమిల నాగయ్య రాష్ట్ర నాయకులు దోసపాటి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరిలతో పాటు పలువురు యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆదాయం ఫుల్... అభివృద్ధి నిల్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిస్థితి ఆదాయం పుల్లు అభివృద్ధి నిల్ గా ఉందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. తిరుమలగిరి మున్సిపల్లో కోట్ల రూపాయల ఆదాయం ఉన్నప్పటికీ తిరుమలగిరి అభివృద్ధి జరగక పోవటం శోచనీయమన్నారు. ఇంటి పన్నులు, నల్ల బిల్లులు, ఇంటి నిర్మాణం కోసం బిల్లులు, ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ బిల్లులు, వేలపాట బిల్లులు వీటన్నిటితో పాటు ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధి కోసం ఇస్తున్న కోట్ల రూపాయలను మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులు వీరందరూ కుమ్మక్కై కోట్ల రూపాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇంత ఆదాయం తిరుమలగిరిలో ఉన్నప్పటికీ కనీసం వీధుల వెంట సిసి రోడ్లు డ్రైనేజీ సరిగ్గా లేక అనేకమంది కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని, దోమలు కుక్కలు పందులకు నిలయంగా మారిన పట్టించుకోకపోవడం సరి కాదన్నారు. అధికార పార్టీ తిరుమలగిరి మున్సిపల్ డెవలప్మెంట్ కోసం కోట్ల రూపాయలు నిధులు కేటాయించామని ప్రకటనలు ఇస్తా ఉంది కానీ ఎక్కడ డెవలప్ జరిగిన దాఖలాలు లేవన్నారు. మున్సిపల్ పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



పెద్దగట్టు జాతరలో దుకాణాలకు 9 నుంచి స్థలాల కేటాయింపు

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరలో దుకాణాల నిర్వహణకు ఈనెల 9,10,11 తేదీల్లో స్థలాలు కేటాయించేందుకు రసీదులు ఇవ్వనున్నట్లు వేలం పాట హక్కుదారులు మామిడి కిరణ్, పాల్వాయి లక్ష్మణ్ తెలిపారు. గురువారం పెద్దగట్టు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రసీదులు పొందినవారు పైన పేర్కొన్న తేదీల్లో సంప్రదించాలని సూచించారు. నిర్ణయించిన తేదీ అనంతరం వస్తే స్థలం ఇవ్వబడదని తెలిపారు. నిర్ణిత సమయానికి వచ్చి రసీదులు పొంది సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండవ రాము, పాల్వాయి ప్రభాకర్, వినయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-చండూరు

మండల స్థాయి కబడ్డీ పోటీలను గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడా పోటీలను చండూరు సిఐ వెంకటయ్య మండల కేంద్రంలోని డాన్బోస్కో జూనియర్ కళాశాల లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ పోటీలు ఈనెల 3వతేది వరకు జరుగుతాయన్నారు. శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచింది

- 10న ఇంద్ర పార్క్ వద్ద జరుగు ధర్నా జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ నియోజక వర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ చట్టానికి గతేడాది కేటాయించిన రూ.86 వేల కోట్లు కేటాయించి రూ.63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఏడాదికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి రూ.600 ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకోలేదన్నారు. పట్టణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో పేదలు ఉన్నందున పట్టణ ఉపాధి హామీని ప్రారంభించాలని అనేకసార్లు సూచించినప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉన్నదని విమర్శించారు. విద్యా వైద్యాన్ని విస్మరించారన్నారు. బీహార్ కు సంబంధించిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10 న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, దేవరకొండ చింతపల్లి నేరేడు కొమ్ము పీఏ పల్లి, డిండి ,చందంపేట మండల కార్యదర్శులు నల్ల వెంకటయ్య, ఉడు గుండ్ల రాములు, నాగటి నాగరాజు, కావాలి కృష్ణయ్య, చపాక నిరంజన్, శ్రీనివాసు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పెరిక విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి బొడిగె వెంకటేశం, ప్రజా సంఘాల నాయకులు జ్యోతి ,నల్లాస్ శీను, బిజిలి లింగయ్య, నరసింహ పాల్గొన్నారు.

మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహిళను హత్య చేసిన కేసులో నిందితుడు మూజవర్ నూర్ మహమ్మద్ కి 2వ ఏ డీ జే , ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి రోజా రమణి జీవిత ఖైదు విధించినట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలలోకి వెళ్తే 2014. జూన్ 26న రోజున కనగల్ మండల పరిధిలోని పర్వతగిరి గ్రామ శివారులో ఒక కల్లు గుడిసెలో గుర్తు తెలియని మహిళ హత్యకు గురయ్యారు అని గ్రామ పంచాయతీ వీఆర్ఓ ఇచ్చిన పిర్యాదు మేరకు కనగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించగా మృతురాలు చివ్వెంల మండలం వస్రం తండాకు చెందిన భూక్యా విజయ భర్తను వదిలి ఒంటరిగా జీవనం సాగిస్తున్నది .ఆమెకు ఒక బాబు ,కూతురు ఉన్నారు. నిందితుడైన కర్నూలు జిల్లాకు చెందిన ముజవార్ నూర్ మహమ్మద్ కేబుల్ ఆపరేటర్ గా సూర్యాపేటలో పని చేస్తున్న క్రమంలో ఆమెకు పరిచయం ఏర్పడి కొంత కాలంగా సహజీవనం చేస్తుంది. ఆమె వేరే వాళ్ళతో వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఎలాగైనా ఆమె చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారంగా ఆమె కూతురైన కల్యాణికి దేవరకొండ నందు యస్.సి యస్.సి గురుకుల పాఠశాలల్లో సీటు మాట్లాడాదమని తన బైక్ పైన ఎక్కించుకొని దేవరకొండ తీసుకెళ్లి తిరిగి వచ్చే క్రమంలో కనగల్ మండల పరిదిలోని పర్వత గిరి గ్రామ శివారులో మధ్య రాత్రి 12. గంటల ప్రాంతంలో కల్లు గుడిసెలో ఆగి మద్యం తాగించి మతిస్థిమితం కోల్పోయింది. ఇదే అదునుగా భావించి తలపై బండ రాయితో మోది హత్య చేసి ఎవరు గుర్తుపట్టకుండా పెట్రోల్ పోసి తగలపెట్టి పారిపోయాడు. గురువారం ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి రోజా రమణి విచారణ జరిపి నిందితుడైన ముజావర్ నూర్ మహమ్మద్ కి జీవిత ఖైది విధించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో సరైన ఆధారాలు కోర్టులో సమర్పించిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ రాములు నాయక్, సిఐ సుబ్బ రాం రెడ్డి,పి.పి అఖిల, ఇప్పటి సిఐ వెంకటయ్య యస్.ఐ విష్ణు మూర్తి,కోర్టు కానిస్టేబుల్ నగేష్, లైజనింగ్ ఆఫీసర్ సరేందర్,మల్లికార్జున్ గార్లని జిల్లా ఎస్పి అభినందించారు. అలాగే ఇటీవల జంట హత్య కేసులో నిందితులకు సరైన ఆధారాలు కోర్టులో సమర్పించి నిదితునికి జీవిత ఖైది విధించినందుకు అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ సుబ్బ రాం రెడ్డి ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-పెద్దవూర

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో పోలీస్ వారి తరుపున సాగర్ సీఐ బీసన్న పెద్దవూర మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాల లో కబడ్డీపోటీలు గురువారం అట్ట హాసంగా ప్రారంభి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఈ పోటీలు పోలీస్ వారి ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా నిర్వహింస్తున్నామన్నారు. మండలంలో మొత్తం 14 టీములు పోటీలు పాల్గొంటున్నాయని అన్నారు.పోటీలలో గెలువు ఓటములు సహజమని క్రీడాల్లో స్ఫూర్తిని చాటాలన్నారు. న్యాయ నిర్నెతలుగా ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన రెండు టీములను డివిజన్ స్థాయికి ఎంపిక జరుగుతుందని అన్నారు.డివిజన్ స్థాయిలో ప్రతిభ చాటిన టీములు జిల్లా స్థాయిలో పాల్గొంటాయని అన్నారు. మండలస్థాయి పోటీలలో గెలుపొందిన జట్లు కు ప్రథమ బహుమతి 2500, ద్వితీయ బహుమతి 1500, తృతీయ బహుమతి 1000లుగా నిర్ణయం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎస్ఐ వీరబాబు, పోలిస్ సిబ్బంది, తోడిమ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వేములపల్లి

పోలీస్శాఖ అధ్వర్యంలో మండలకేంద్రంలో గురువారం మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. యువత పెడదారి పట్టకుండా"మిషన్ పరివర్తన్-యువతేజం"కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ కబడ్డీ పోటీలు పెట్టినట్టు పోలీసులు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5000, రెండో బహుమతి రూ.2500, మూడో బహుమతి రూ.1500 అందిస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో క్రీడా పోటీలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్ ,ఎన్ ఎస్ యుఐ నాయకులు వినోద్ ఉన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన రైతు వడ్డే రాములు(55) అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం వారి కుటుంబానికి చందుపట్ల బ్యాంకు తరపున రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ గంధమల్ల వెంకటేశ్వర్లు, సంఘ సిబ్బంది సీఈఓ నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, బోడ సంజీవ, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఒక వ్యవస్థ పని చేయడానికి కావలసిన అనేక విషయాలను గుర్చి స్వపారి పాలన దినోత్సవం తెలుపనుందన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా డీ. సౌజన్య, డిఈఓగా అఖిల, కలెక్టర్ గా లిప్సిక్ ఎమ్మెల్యేగా యూనిస్ బాబా, జెడ్పి చైర్మన్ గా విశాల్, సర్పంచ్ గా బింగి సాయి తేజ లతోపాటు పలువురు ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా చక్కగా వ్యవహరించారు. న్యాయ నిర్నేతలుగా ఉపాధ్యాయులు వ్యవహరించినట్లు చెప్పారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. సపరిపాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారినందరిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

నేటి నుండి పాతగుట్ట బ్రహ్మోత్సవాలు

ముగిసిన అధ్యయనోత్సవాలు.. 10న కల్యాణం, 11న రథోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయం పాత గుట్ట ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు స్వస్తి వచనము విశ్వక్సేన ఆరాధన పుణ్య హవనంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. బ్రహ్మోత్సవాలలో ముఖ్య కార్యలైన స్వామి వారు ఎదుర్కొలను 9వ తేదీన నిర్వహిస్తుండగా 10వ తేదీన కళ్యాణము 11వ తేదీన దివ్య విమాన రథోత్సవము చేపట్టనున్నారు. 12న బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్నంలోని మెయిన్ రోడ్డు వద్ద లైటింగ్ తోరణం ఏర్పాటు చేశారు. లైటింగ్ను భక్తులకు అలరించేలా ఏర్పాటు చేశారు. ఉత్సవాల ముందు జరిగే అధ్యయన ఉత్సవాలు పురపట్టు సేవా రామానూజ చర్యా తిరుమంజనం అనుసంధానంతో ముగిసాయి. వేడుకల్లో అనువంశిక ధర్మకర్త నర్సింహ మూర్తి, ఈవో భాస్కరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-రాజాపేట

కలెక్టర్ ఆదేశాలతో గురువారం రాజపేట మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల పరిధిలోని విద్యార్థుల ఇంటి వద్దకు గురువారం ఉదయం ఉపాధ్యాయ బృందం వెళ్లి విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాల పరిధిలోని పదవ తరగతి విద్యార్థుల ఇంటి వద్దకు ప్రధానోపాధ్యాయులతో కలిసి ఉపాధ్యాయ బృందం వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని అందజేశారు. ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.

కబడ్డీ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

జిల్లా పోలీస్ శాఖ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం అనే కార్యక్రమంలో భాగంగా గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు కబడ్డీ పోటీలను నిర్వహించగా ఈ పోటీల్లో గౌరికుంట తండా గ్రామ క్రీడాకారులు మొదటి బహుమతి గెల్పొందగా రెండవ బహుమతి గెలుపొందినటువంటి గుడి తండా గ్రామ క్రీడాకారులకు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతులను కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తిల చేతులు మీదుగా క్రీడాకారులకు బహుమతులతో పాటు, నగదును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయ గౌడ్ మాట్లాడుతూ యువకులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి సన్మార్గంలో నడవాలని డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఫ్రెండ్లీ పోలీస్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఆర్. నాగేశ్వరరావు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.